బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా

- కారుదే జోరు.. కేసీఆర్‌దే గెలుపు
- అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ గుబాళింపు
- బీఆర్ఎస్ పార్టీకి పక్కాగా 76 సీట్లు
- మెజార్టీ జనం సీఎం కేసీఆర్ వెంటే
- 14 లక్షల మంది ఒపీనియన్స్ సేకరిస్తే 44.62 శాతం ఓట్లు కారుకే
- కాంగ్రెస్‌కు 25, బీజేపీకి 9 సీట్లు
- 'మిషన్ చాణక్య' సర్వేలో సుస్పష్టం

తెలంగాణలో వార్ వన్‌సైడే.. బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా.. ఏ ప్రామాణిక సర్వేల్లోనైనా స్పష్టమవుతున్నది ఇదే. అసెంబ్లీ ఎన్నికలపై శాస్త్రీయంగా నిర్వహిస్తున్న సర్వేల్లో సబ్బండ వర్ణాలు సంక్షేమ సారథి కేసీఆర్ వెంటే ఉంటామని వెల్లడిస్తున్నారు. నిన్న ఇండియా టీవీ, ఫ్యాక్ట్ స్మార్కెటింగ్ సంస్థ.. ఈ రోజు 'మిషన్ చాణక్య' సర్వేల్లోనూ బీఆర్ఎస్ లీసౌండింగ్ విక్టరీ ఖాయమని తేలింది. 70కిపైగా సీట్లతో రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరనున్నదని వెల్లడయ్యింది. కారు స్పీడుకు కాంగ్రెస్, బీజేపీ సైడైపోయినట్టు సర్వేల్లో తేలింది.



ఆదివారం సోమాజిగూడలో సర్వే వివరాలు వెల్లడిస్తున్న మిషన్ చాణక్య సంస్థ చైర్మన్ ఏ శివకేశవ్

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): అబద్ధపు ప్రచారాలు, అంచనాలను తలకిందులు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో హై స్పీడ్‌తో దూసుకుపోతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్కుచెదరని ప్రజా మద్దతు, ప్రజాభిమానాన్ని నిలుపుకొంటున్నది. ఇదే విషయం ప్రముఖ సర్వే సంస్థ 'మిషన్ చాణక్య' అధ్యయనంలో వెల్లడయ్యింది. రాష్ట్రంలోని యువత, ఉద్యోగార్థులు బీఆర్ఎస్ పాలనపై సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారని, బీసీలు, ముదిరాజ్‌లు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరాలని కోరుకుంటున్నట్టు తేలింది. కొత్త ఓటర్ల నుంచి మొదలుకొంటే పండు ముసలివరకూ అంతా బీఆర్ఎస్‌వైపే మొగ్గు చూపిస్తున్నట్టు ఆ సంస్థ పేర్కొన్నది. రాష్ట్రంలో మరోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదేనని తేల్చి చెప్పింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పక్కాగా 76 సీట్లు వస్తాయని వెల్లడించింది. ఇక కాంగ్రెస్ 20 -25కే పరిమితం కానుండగా, సోషల్ మీడియా పులి బీజేపీకి 9 సీట్లు మాత్రమే వస్తాయని సర్వేలో తేలింది. ఎంఐఎం పార్టీ తన 7 అసెంబ్లీ సెగ్మెంట్లను నిలుపుకోనున్నది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల రాష్ట్రంలోని 85శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక సామాజికవర్గాల వారీగా తీసుకొంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ అనే తేడా లేకుండా బీఆర్ఎస్ పార్టీకి అందరి అండ పుష్కలంగా లభిస్తున్నది. అన్నింటికంటే అధికంగా మైనార్టీల్లో 48.31 శాతం మద్దతును బీఆర్ఎస్ సాధించగలిగింది. బీసీ నినాదంతో కొన్ని పార్టీలు లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నా, వారిని బీసీలు నమ్మడం లేదు, విశ్వసించడం లేదని సంస్థ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

బీఆర్ఎస్‌కు 44.62శాతం ఓట్లు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 'మిషన్ చాణక్య' రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం నిర్వహించింది. 'నా రాష్ట్రం-నా ఓటు-నా నిర్ణయం' ట్యాగ్‌లైన్‌తో పరిశోధన నిర్వహించి సంస్థ ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయా అధ్యయన నివేదికను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 117 నియోజకవర్గాల్లో 14 లక్షల శాంపిళ్లను అధ్యయనం చేసిన సంస్థ ఆయా వివరాలను వెల్లడించింది. మే నెలకు ముందు, మే నుంచి ఇప్పటి వరకు రెండు విడతల్లో ఈ సంస్థ అధ్యయనం చేసింది. మే నెల ముందు వరకు బీఆర్ఎస్‌కు 46.75 శాతం ఓట్లు, మే నుంచి ఇప్పటి వరకు 44.62 శాతం ఓట్లు వస్తాయని మిషన్ చాణక్య సంస్థ చైర్మన్ ఏ శివకేశవ్ వెల్లడించారు. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల తర్వాత మహిళావర్గం నుంచి సానుకూలత వ్యక్తమవుతున్నదని శివకేశవ్ తెలిపారు. తాము ఏ పార్టీకి అనుకూలం కాదని, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలనే ఈ నివేదికను వెల్లడించామని స్పష్టం చేశారు.

సామాజిక వర్గాలవారీగా బీఆర్ఎస్‌కు మద్దతు

- సామాజిక వర్గాలవారీగా తీసుకొంటే బీఆర్ఎస్‌కు బీసీలు 45.97, ఓసీలు 41.20, ఎస్సీలు 43.17, ఎస్టీలు 44.45 శాతం, మైనార్టీలు 48.31 శాతం చొప్పున మద్దతుగా నిలుస్తున్నారు.
- బీజేపీకి 24.60 శాతం మంది బీసీలు మాత్రమే మద్దతిస్తున్నారు. ఇక ఓసీలు 24.89, ఎస్సీలు 16.60, ఎస్టీలు 16.41, మైనార్టీలు 5.52 శాతం మాత్రమే ఆ పార్టీ పట్ల సర్వేలో సానుకూలత వ్యక్తం చేశారు.
- కాంగ్రెస్ అన్ని వర్గాల మద్దతును పొందలేకపోతున్నది. ఆ పార్టీకి బీసీల అండ 26.70శాతం మాత్రమే కాగా, ఓసీలు 29.62, ఎస్సీలు 33.67, ఎస్టీలు 37.16,, మైనార్టీలు 36.41శాతం మాత్రమే అనుకూలంగా ఉన్నారు.
- మైనార్టీల్లో ముస్లింలు 48.32, క్రిస్టియన్లు 50.23, ఇతర మైనార్టీలు 46.38 శాతం బీఆర్ఎస్‌కే జై కొడుతున్నారు.
- కార్మికుల్లో 44.14, గృహిణుల్లో 50.29, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 38.97, ప్రైవేట్ ఉద్యోగుల్లో 38.95, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 40.35, నిరుద్యోగుల్లో 37.98, వ్యాపారుల్లో 43.34, విద్యావేత్తల్లో 45.08శాతం ఓటర్లు గులాబీ పార్టీవైపే ఉన్నారు.
- ఆసరా పెన్షన్‌దారుల్లో 52.13 శాతం, దివ్యాంగుల్లో 51, రైతుల్లో 48.52 శాతం ప్రభుత్వ పట్ల సానుకూలంగా ఉన్నారు.

కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మధ్య తేడా 11 శాతం

రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న హడావిడికి.. సర్వే ఫలితాలకు అస్సలు పొంతన ఉండటం లేదు. కాంగ్రెస్ నేతలు ప్రమాణస్వీకార తేదీలు.. నేనే సీఎంనంటూ ప్రగల్భాలు పలుకుతుండగా, క్షేత్రస్థాయిలో వాస్తవాలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. మిషన్ చాణక్య సర్వేలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మధ్య ఓట్ల శాతం తేడాయే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. బీఆర్ఎస్‌కు 44.62 శాతం, కాంగ్రెస్‌కు 32.71 శాతం ఓట్లు వస్తాయని మిషన్ చాణక్య సంస్థ వెల్లడించింది. అంతే ఈ రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా 11.91 శాతం. ఒక్కోసారి ఓట్ల శాతం రెండు, మూడు శాతం ఉండగా ఫలితాల్లో భారీ తేడాలున్న సందర్భాలెన్నో ఎన్నికల్లో జరిగాయి. ఈ లెక్కన 11 శాతం తేడా ఉందంటేనే కాగ్రెస్ ఏ దశలోనూ పోటీనిచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

ఓట్ల శాతం

పార్టీ	పురుషులు	మహిళలు	మొత్తం
బీఆర్ఎస్	38.91	50.32	44.62
బీజేపీ	20.14	15.05	17.60
కాంగ్రెస్	33.76	31.65	32.71
ఇతరులు	7.19	2.98	5.08

వయస్సులవారీగా బీఆర్ఎస్‌కు మద్దతు

వయసు	బీఆర్ఎస్	బీజేపీ	కాంగ్రెస్
18-25	38.01	28.62	26.27
26-35	41.30	22.21	28.91
36-45	43.02	17.28	36.17
46- 55	46.72	15.78	35.23
56-65	48.01	11.59	33.71
65+	50.64	10.12	35.96

కులాల వారీగా బీఆర్ఎస్‌కు ఓటింగ్ శాతం

కులం	శాతం
ముదిరాజ్	45.91
మున్నూరుకాపు	45.83
యాదవ	49.66
కురుమ	45.68
గౌడ	47.43
పద్మశాలీ	41.53
రజక	47.09
విశ్వకర్మ	43.93
నాయీబ్రాహ్మణ	45.55
కుమ్మరి	44.37
గంగపుత్ర	46.45
ఉప్పరి	44.46
మేదరి	40.10
పద్మశాలి	49.92
బోయ	47.86
ఆరె కటిక	49.44

ఓసీల్లోని కులాల్లో బీఆర్ఎస్‌కు మద్దతు

కులం	శాతం
రెడ్డి	43.27
బ్రాహ్మణ	41.21
ఆర్యవైశ్య	40.25
కమ్మ	36.80
బలిజ	41.51
వెలమ	50.03

ఎస్సీ కులాల్లో బీఆర్ఎస్‌కు మద్దతు

కులం	శాతం
మాదిగ	47.09
మాలలు	46.02
బుడిగజంగాలు	45.03
నేతకాని	43.56
బైండ్ల	43.32
గోసంగి	41.30
హరిదాసులు	40.20

ఎస్టీల్లో బీఆర్ఎస్‌కు మద్దతు

కులం	శాతం
లంబాడి	47.39
చెంచు	39.41
కోయ	44.12
గోండు	50.21
ఎరుకల	40.05

భైంసా పట్టణంలోని తన నివాసంలో మీడియా సమావేశంలో కంటతడి పెడుతున్న నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు పడకంటి రమాదేవి

బీజేపీలో కష్టానికి గుర్తింపు లేదు

టికెట్ ఇవ్వకుండా పార్టీ అన్యాయం చేసింది

బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు కంటతడి

పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు రమాదేవి ప్రకటన

భైంసా, అక్టోబర్ 22: ముథోల్ టికెట్ తనకు ఇవ్వకుండా బీజేపీ అధిష్ఠానం అన్యాయం చేసిందని ఆ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి కంటతడి పెట్టుకున్నారు. ఆదివారం రాత్రి నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదేండ్ల నుంచి పార్టీకి కష్టపడి పనిచేస్తే గుర్తింపు దక్కలేదని వాపోయారు. ఏడాది కిందట పార్టీలోకి వచ్చిన వారికి బీజేపీ టికెట్ ఇచ్చిందని మండిపడ్డారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయగా.. రాష్ట్రంలోని బీజేపీ అభ్యర్థుల కంటే తనకే అధిక ఓట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని, బీజేపీకి గుణపాఠం చెప్తానని హెచ్చరించారు. శ్రమకు గుర్తింపు ఇవ్వనికి బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.

వర్షకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
నల్లగొండ	37.5°c	22.0°c
రంగారెడ్డి	36.8°c	15.9°c
ఆదిలాబాద్	36.4°c	15.8°c
ఖమ్మం	34.0°c	22.0°c
మెదక్	33.3°c	16.5°c
నిజామాబాద్	33.3 °c	20.1°c
వరంగల్	33.0°c	21.0°c
మహబూబ్‌నగర్	32.8°c	22.5°c
హైదరాబాద్	32.3°c	21.6°c
కరీంనగర్	32.0°c	20.0°c

నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

పవర్‌గ్రిడ్‌లో..

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 184
- పోస్టులు: ఇంజినీర్ ట్రెయినీ
- విభాగాలు: సీఎస్, ఎలక్ట్రికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్
- ఎంపిక: గేట్- 2023 స్కోర్, జీడీ, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్లో
- చివరితేదీ: నవంబర్ 10
- వెబ్‌సైట్: https://www.powergrid.in

మిధానిలో..

హైదరాబాద్‌లోని మిశ్ర ధాతు నిగం లిమిటెడ్ (మిధాని)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 54
- పోస్టులు: జూనియర్ ఆపరేటర్ ట్రెయినీ
- విభాగాలు: ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, మెటలర్జీ, మెకానికల్, ఎలక్ట్రికల్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 1
- వెబ్‌సైట్: https://midhani-india.in

సీసీఐఎల్‌లో...

సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సీసీఐఎల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 32
- పోస్టులు: ఇంజినీర్లు
- విభాగాలు: ప్రొడక్షన్, మెకానికల్, సివిల్, మెకానికల్, మార్కెటింగ్, లీగల్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 31
- వెబ్‌సైట్: www.cciltd.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఎకానమీ, ఐఐటీ-నీట్ ఫౌండేషన్, ఎస్‌జీటీ మ్యాథ్స్ మెటీరియల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఆర్నెల్లకే కర్ణాటక అతలాకుతలం

- కాంగ్రెస్ పాలనలో అంధకారం
- పూటకో గ్యారెంటీ ఎగిరిపోతున్నది
- ఆ పార్టీ దాష్టీకాలను ప్రజలు మర్చిపోలే
- గుండె లోతుల్లోని గాయాలింకా మానలేదు: మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ హయంలో కర్ణాటక అంధకారంగా మారిందని, అక్కడ ఎన్నికల సందర్భం గా ఆ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు పూటకొకటి ఎగిరిపోతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. 6 నెలల పాలనలోనే ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రజల ఆందోళనలు తట్టుకోలేక అక్కడి కాంగ్రెస్ అతలాకుతలం అవుతున్నదని ఎద్దేవాచేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణ మేమే ఇచ్చినం' అంటున్న కాంగ్రెస్ మాటను విని ప్రజలు చీత్కరించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన బలిదానాలు, గుండె కోతలు, ఆ పార్టీ చేసిన లోతైన గాయాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని వెల్లడించారు. ఎన్నో అవమానాలు, అవహేళనల అనంతరం కేసీఆర్ నేతృత్వంలో పోరాడి తెలంగాణ సాధించుకున్నట్టు వివరించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ పరిపాలనను విప్లవంగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఎన్నికల వేళ మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ ఆచరణాత్మక హామీలు ఇచ్చారని వెల్లడించారు.

అభివృద్ధికి ఐకాన్‌గా తెలంగాణ

కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అభివృద్ధికి ఐకాన్‌గా నిలిపారని నిరంజన్‌రెడ్డి స్పష్టంచేశారు. విద్య, వైద్యం, తాగునీళ్లు, సాగునీళ్లు, విద్యుత్తు రంగాలలో గణనీయంగా అభివృద్ధి సాధించామని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేండ్లలో అన్ని రంగాల్లో అనతి కాలంలో వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని పునరుద్ఘాటించారు. 38 రోజుల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు. జాతీయ సర్వేలు కూడా బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడతాయని చెప్తున్నాయని అన్నారు. 'తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజలతో ఉన్నాం. వారికి ఏం చేయాలో చేశాం. ఇంకేమి చేయాలో కూడా తెలుసు' అని చెప్పా రు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో విప్ బాల్క సుమన్

కాంగ్రెస్‌ను నమ్మితే చీకట్లే

- కర్ణాటకలో సాగుకు రెండు గంటలు కూడా కరెంటివ్వలేని దుస్థితి
- ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో 2014కు ముందు పరిస్థితులు: మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజలు, రైతులు కాంగ్రెస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆ పార్టీని నమ్మితే అంధకారం రాజ్యమేలుతుందని విద్యుత్తుశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సూచించారు. కర్ణాటకలో వ్యవసాయానికి 2 గంటలు కూడా కరెంటు ఇవ్వలేని దుస్థితి ఆ పార్టీది అని, అక్కడి రైతులు ధర్నాలు చేస్తున్న విషయాన్ని తెలంగాణ రైతులు గమనించాలని సూచించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో విప్ బాల్క సుమన్, బీఆర్ఎస్ నేత రాజారాంయాదవ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక పరిస్థితులు ఇక్కడ వస్థాయని హెచ్చరించారు. బెంగళూరు సహా అన్ని ప్రధాన నగరాల్లో కరెంటు కోతలు ఉన్నాయని తెలిపారు. రైతులు సబ్‌స్టేషన్లలో మొసళ్లను వదిలి నిరసన తెలుపుతున్నారని వివరించారు. అక్కడ నిరంతరాయంగా 5 గంటల కరెంటు కూడా ఇవ్వలేని కాంగ్రెస్.. ఇక్కడ ఏదో చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే 2014కు ముందు పరిస్థితులు వస్తాయని గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్‌లో మిగులు విద్యుత్తు ఉన్నా, ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నారు కానీ, రైతులకు 7 గంటలే ఇస్తున్నారని తెలిపారు. బీజేపీ రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉన్నదన్నారు.

మన దగ్గర విద్యుత్తు డిమాండ్ పెరిగినా..

తెలంగాణలో సెప్టెంబర్‌లో అంచనాకు మించి విద్యుత్తు డిమాండ్ ఏర్పడితే సీఎం కేసీఆర్ రైతులకు ఇబ్బంది లేకుండా చూశారని మంత్రి గుర్తుచేశారు. కర్ణాటకలో సగం ఉన్న తెలంగాణలో 15 వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్‌ను తీర్చగలుతున్నామని వివరించారు. మేడిగడ్డ బ్రిడ్జిపై ప్రభుత్వం నిపుణులతో విచారణ చేయిస్తుందని స్పష్టం చేశారు. జానారెడ్డి మంత్రిగా ఉన్నపుడు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రాత్రి పూట కూడా జనరేటర్ల అవసరం ఉండేదని, కానీ ఇప్పుడా పరిస్థితి లేదని చెప్పారు. వయసుతో పాటు జానారెడ్డి అబద్ధాలు పెరుగుతున్నాయని చురక అంటించారు.

బీఆర్ఎస్ మ్యాని'ఫెస్టివల్'!

- కేసీఆర్ హామీలపై 67% మంది విశ్వాసం
- హ్యాట్రిక్ పక్కా అంటున్న 42% మంది
- మసకబారిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు
- కేసీఆర్ సభలతో పెరిగిన బీఆర్ఎస్ గ్రాఫ్
- రాహుల్ పర్యటనతో కాంగ్రెస్ గ్రాఫ్ డౌన్
- 'తెలంగాణ ఇంటెన్షన్'.. వీక్లీ ఎలక్షన్ ట్రాకర్ రిపోర్టు వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రకటన తర్వాత ప్రజల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ మరింత పెరిగింది. భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)ది సర్వజన మ్యానిఫెస్టో అని 'తెలంగాణ ఇంటెన్షన్' సంస్థ సర్వేలో తేలింది. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై 'తెలంగాణ ఇంటెన్షన్' వీక్లీ ఎలక్షన్ ట్రాకర్ రిపోర్టును ఆదివారం విడుదల చేసింది. మ్యానిఫెస్టో జనరంజకంగా, సకలజన ఆమోదయోగ్యంగా ఉన్నదని 67 శాతం మంది అభిప్రాయపడ్డారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, కేసీఆర్ బీమా, రైతుబంధు, ఆసరా పింఛన్ల సాయం పెంపు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి అంశాలపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతున్నదని సర్వేలో వెల్లడైంది. గతంలో మాదిరిగా ప్రతి పేద కుటుంబానికి ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరేలా పకడ్బందీ ప్రణాళికతో మ్యానిఫెస్టో రూపొందించారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టో ఓటర్లను ఆకట్టుకునేలా ఉన్నదని 61 శాతం మంది చెప్పారు. ముఖ్యమంత్రిగా మూడోసారీ కేసీఆరే అధికారంలోకి రాబోతున్నారని, దీనిలో మ్యానిఫెస్టోది కీలక పాత్రని 44 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేశారు. మరిన్ని సంక్షేమ పథకాలు ఉంటాయని ఆశించామని 24 శాతం మంది అభిప్రాయపడ్డారు. మ్యానిఫెస్టోతో సంబంధం లేకుండా గతంలో సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, ఈసారి కూడా అదే జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టో అత్యద్భుతంగా ఉన్నదని, విపక్షాలు ఆ దరిదాపుల్లోకి కూడా రాలేవని 29 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఈ దెబ్బకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు కనుమరుగయ్యాయని పేర్కొన్నారు.



మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం

తెలంగాణలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని మరోసారి స్పష్టమైంది. ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని 'తెలంగాణ ఇంటెన్షన్' సర్వే తేల్చింది. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని 42 శాతం మంది అభిప్రాయపడితే, కాంగ్రెస్ వస్తుందని 32 శాతం, బీజేపీకి 10 శాతం మంది ఓటేశారు. హంగ్ వస్తుందని 9శాతం మంది పేర్కొన్నారు. ఏడుశాతం మంది మాత్రం ఏమీ చెప్పలేమని తెలిపారు. 55 మందితో తొలి జాబితా ప్రకటించిన తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్ మరింత పడిపోయిందని సర్వేలో తేలింది. గతంతో పోల్చితే కాంగ్రెస్‌కు ఒకశాతం మంది దూరమైనట్టు పేర్కొంది. రాహుల్‌గాంధీ ప్రజలను పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నారని, జన సమీకరణలో కాంగ్రెస్ విఫలమవుతున్నట్టు తేలింది. బీజేపీలో గత వారం రోజులుగా ఎలాంటి చలనమూ లేదని, దాని గురించి ప్రజల్లో ఆశించిన స్థాయిలో చర్చ జరగడం లేదని నివేదిక వివరించింది. సీఎం కేసీఆర్ బహిరంగ సభల తర్వాత బీఆర్ఎస్ గ్రాఫ్ మరింత పెరిగిందని సర్వే స్పష్టం చేసింది.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల అభిప్రాయం

ఆమోద యోగ్యం	67%
ఓటర్లను ప్రభావితం చేసేలా ఉంది	64%
అధికారంలోకి రావడానికి మ్యానిఫెస్టో దోహదపడుతుంది	44%
బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతం, ప్రతిపక్షాలు ఆ దరిదాపులో కూడా లేవు	29%

మరమ్మతు బాధ్యత మాదే

- బరాజ్ కుంగుబాటుపై లోతైన అధ్యయనం
- అసాధారణ వరదను కూడా తట్టుకుంది
- ఎల్‌అండ్‌టీ బిజినెస్ హెడ్ సురేశ్‌కుమార్
- అధికారులతో కలిసి మేడిగడ్డ సందర్శన

హైదరాబాద్/జయశంకర్ భూపాలపల్లి/మహాదేవ్‌పూర్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ లక్ష్మీబరాజ్ ఏడో బ్లాక్‌లో కుంగిన పిల్లర్‌కు సొంత నిధులతో మరమ్మతులు చేపడతామని బరాజ్ నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ బిజినెస్ హెడ్ జీఎం సురేశ్‌కుమార్ తెలిపారు. కుంగుబాటుకు గల సాంకేతిక కారణాలను అధ్యయనం చేస్తున్నట్టు పేర్కొన్నారు. బరాజ్‌కు వాటిల్లిన నష్టాన్ని సొంత ఖర్చులతో సరిదిద్దుతామని స్పష్టం చేశారు. ఆదివారం సురేశ్ బృందంతో పాటు ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు బృందం సంయుక్తంగా బరాజ్ వద్దకు చేరుకుని విచారణ జరిపింది. అనంతరం సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. మేడిగడ్డ బరాజ్ పిల్లర్ కుంగుబాటు పెద్ద సమస్య కానేకాదని తేల్చి చెప్పారు. పిల్లర్ కుంగుబాటుకు ముందు బరాజ్ వద్ద వచ్చిన శబ్దంపై అనుమానం వ్యక్తం చేశారు. 86 పిల్లర్లతో 1.632 కిలోమీటర్ల పొడవునా బరాజ్ నిర్మించామని, 2019 నుంచి అది పనిచేస్తున్నదని గుర్తుచేశారు. ఈ ఏడాది వరద సీజన్ సహా గత ఐదు వరద సీజన్లను బరాజ్ తట్టుకున్నదని తెలిపారు. బరాజ్ డిజైన్ సామర్థ్యానికి మించి నిరుడు 28.70 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తిందని పేర్కొన్నారు. జూలై 2022లో సంభవించిన అసాధారణ వరదలను కూడా బరాజ్ తట్టుకుందని వివరించారు.

నేడు తేలనున్న ప్రమాద తీవ్రత

బరాజ్‌లో నీరు తగ్గగానే సోమవారం సాయంత్రం కిందికి దిగి వివరాలు సేకరిస్తామని సురేశ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారని పేర్కొన్నారు. ఒక పిల్లర్ వద్ద స్వల్పంగా కుంగిందని, నెల రోజుల్లో పనులు పూరి చేసి పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. నాణ్యత లోపానికి ఏ మాత్రం ఆస్కారం లేదని స్పష్టం చేశారు. ఎల్‌అండ్‌టీ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భారీ నిర్మాణాలు చేపట్టిందని, ఎక్కడా ఎలాంటి రిమార్క్ రాలేదని పేర్కొన్నారు. ఐదేళ్ల వారెంటీ పిరియడ్ ఉండడంతో ప్రభుత్వంపై రూపాయి కూడా భారం పడదని చెప్పారు. త్వరలోనే రాకపోకలు పునరుద్ధరిస్తామని తెలిపారు.

తిరుమలలో నకిలీ ఈడీ అధికారి అరెస్టు

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): తిరుమలలో నకిలీ ఈడీ కమిషనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయవాడకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వేదాం తం శ్రీనివాస్ భరత్ భూషణ్‌గా పోలీసులు గుర్తించారు. నకిలీ ఐడీ కార్డ్స్, విజిటింగ్ కార్డ్స్, ఆధార్ కార్డ్స్ తయారు చేసుకొని వాటి ద్వారా గరుడ సేవకు వీఐపీ బిగ్ బ్యాడ్జ్ పాస్‌ను, వీఐపీ ప్రోటోకాల్ దర్శనాన్ని పొందినట్టు పోలీసులు తెలిపారు.